అమ్మేశాడు. మరో కొత్త స్కీం మొదలుపె ్టాడు. ఇంతచేసినా తానుంటున్న ఊరిలో వ ాత్రం కూపన్లు ఎవరికీ అమ్మలేదు టోపీశ్వరరావు.

''ఏమయ్యా టోపీశ్వరరావు. లక్కీ ఛాన్స్ అంటూ అదేదో లాటరీ కూపన్ ఇచ్చావు ఏమ య్యిందేమిటి?'' కూపన్‌లు కొన్నామని ర ర్తున్న వారెవరైనా అడిగేవారు.

''అయ్యో! ఎప్పుడో లాటరీ తీశాం క ండీ. చిలకలపాడులో సుందరయ్యకు తగిలింద కదా. ఈ సంగతి తెలుపుతూ మీకు కార్డు ాడా రాశానే'' అడిగి వారందరికీ ఇలానే చెప్పేవాడు టోపీరావు.

చిలకలపాడు ఎక్కడుందో ఆ సుందరయ్య ఎవరో ఇంతవర ా ఎవరికీ తెలియదు. ఏ లాటరీ తీయకుండానే 14వేల రూపాయల విలువ చేసే వస్తువులు ఆశ ాపి, లక్షరూపాయల వరకూ సొమ్ముచేసుకున్న డు.

టోపీశ్వరరా ) అందంగా అందరికీ టోపీ తగి లించాడని ఎవరికీ అనుమానం రాలేదు. లక్కీ-ఛాన్స్ అంటే ఆశపడ్డార కాని అది టోపీశ్వరరావుకే లక్కీ-ఛాన్స్ అని ఎవరూ అర్థం చేసుకోలేకపోయారు.

టోపీశ్వరరావులాంటివారు ముఖమల్ టోపీ తమకు తగిలిస్తున్నా తెలుసుకోకుండా ఆశకు పోయి మోసపోతున్న ప్రజలున్నంత కాలం వారి మోసాలు మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతూనే ఉంటాయి.

**-టి.రామాంజనేయులు**
**(హొలహర్వి)**

''ఒకదోసె''

''మసాలానా? ప్లెయినా?''

''మసాలా దోసె''

''స్పెషల్ మసాలానా? సాధారణ మసా లానా?''

''స్పెషల్''

''వెన్నకావాలా? అక్కర్లేదా?''

# ట్రీట్‌మెంట్

''వెన్నకావాలి''

బేరర్ ఘుమఘుమలాడే స్పెషల్ మసాల దోసె వెన్నతో సహా తెచ్చి నాముందు టేబుల్ పైన వయ్యారంగా కూచోబెట్టాడు. దానిమీద ద ిచేసి మడతలమధ్య దాక్కున్న మసాలాని వె తీసి హాయిగా ఆరగిస్తున్నాను. ఆ అద్భుత రసా ్వదన పూర్తికానే లేదు. మళ్లీ దాపురించాడా బేరర్ బుల్ ముందు.

''కాఫీ తాగుతారా? టీ తాగుతారా?''

''పాలు పట్రా''

''గేదెపాలా? ఆవు పాలు కావాలా?''

''ఆవుపాలు చాలు''

''స్పెషల్‌మిల్కా? ఆర్డినరీ మిల్కా?''

''స్పెషల్ మిల్క్''

''బాగా వేడిగాకావాలా? మామూల వేడి చాలా?''

''బాగా వేడి''

నా బుర్ర వేడెక్కుతోంది. అయినా ఈ బేరర్ అనబడే ద్వైతి నా అద్వైత సిద్ధికి ఇలా ఎ ుకు అడ్డం తగులుతున్నాడో అర్థంకాలేదు. వేడి ేడిపా లతో వాడు తిరిగి వచ్చేసరికి మసాలా దో పని పూర్తి అవుతుంది ప్రశాంతంగా అని ఆశప ్డాను. ఉహూ! నక్షత్రకుడిలా వాడు ఇప్పట్లో నన వది లేట్టు కనిపించలేదు. మళ్లీ మొదలుపెట్టాడు

''పాలల్లో పంచదార వెయ్యాలా? అక్కర్లే ా?''

''పంచదార వెయ్యి''

''గాజుగ్లాసుల వేసి తేవాలా? మామూలు కప్పు సరిపోతుం ?''

నాకు ఘుండిపో యింది.

''ఏదో ఒకటి ఏడువు'' అన్నాను చిరాగ్గా. నా చికాకుతో వాడికేం పని? నన్ను ఫుట్‌బాల్ ఆడటం లోనే వాడికి ఆనం ంగా ఉన్నది కదా.



''ఇప్పుడే ప ్రామంటారా? కాస్సేపు ఆగమం టారా?''

''ఇప్పుడే. వె ్ళ త్వరగా''

బొంగరంలా ిర్రున తిరిగి సర్రుమని వెళ్లిపో యాడు టేబుల్ దగ్గర్నించి. పంచదార వేసిన స్పెషల్ ఆవుపాల పొగలు కక్కుతుండగా తళతళ లాడే పాలగ్లాసు ె ్చి నా ముందు పెట్టాడు.

ప్లేటు పక్కకి నెట్టి పాలగ్లాసు అందుకున్నాను. నేను తాగడం పూ ్తికాలేదు. బిల్లు తెచ్చి పెట్టాడు బేరర్. ఆ బిల్లు ) పళ్లెంలో తాను అందించిన సేవకి చెల్లుబడిగా బరువైన టిప్ కోసం పళ్లెంవైపు ఏకాగ్రతతో చూస్తూ నిలబడ్డాడు అక్కడే బేరర్. వాడు ద్వైతి. అద్వైతానికి ప్రబలమైన శత్రువు. వాడి షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలనిపించింది నాకు. పాల గ్లాసు ఖాళీచేసి చివాలున తలెత్తి సూటిగా వాడి కళ్లల్లో కళ్ళు పెట్టి అడిగాను.

''బిల్లు చెల్లించాలా? అక్కర్లేదా?''

ఎదురుచూడని ప్రశ్న చెవిన పడగానే బేరర్‌కి బుర్ర గిర్రుమని తిరిగిపోయినట్టుంది. ఓ వేదాం తపు వెఱ్ఱినవ్వు మొహమంతా పులుముకున్నాడు.

''ఇవ్వాలికదా సార్?'' అన్నాడు.

నాకు ఇప్పుడు అన్నీ ఒకటికి బదులు రెండుగా కనిపించడం మొదలైంది.

''నోట్లివ్వాలా? చిల్లరా?'' అన్నాను.

బేరర్ షాక్‌నించి మెల్లగా తేరుకుంటూ నా వంక దీనంగా చూశాడు.

నవ్వుకుంటూ బయటికి నడిచాను.

**-వి.రాఘవేంద్రరావు(సైదాబాద్)**